జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఖమ్మం

ఆదివారం | 28 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 4

## ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని లకారం ట్యాంక్ బండ్ వద్ద జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా పర్యాటక శాఖచే ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. పర్యాటక శాఖచే చేపట్టిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు పాల్గొని సందడి చేశారు.ఈ వేడుకల్లో జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి,వివిధ శాఖల అధికారులు,కళాకారులు,ప్రజలు పాల్గొన్నారు.



## నైపుణ్యంతో మంచి ఉపాధి అవకాశాలు లభ్యం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** : మనకు మంచి నైపుణ్యం ఉంటే ఉపాధి అవకాశాలు ఎక్కువగా లభిస్తాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏటిసి కేంద్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభించిన కార్యక్రమంలో ఖమ్మం ఐటిఐ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏటిసి ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు మంచి శుభ వార్త చెప్పారని, వచ్చే సంవత్సరం నుంచి ఏటిసి లలో చేరిన ప్రతి విద్యార్థికి నెలకు 2 వేల రూపాయలు స్టైపెండ్ అందించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత ఏ.టి.సి. కేంద్రం ద్వారా అందించే నైపుణ్య కోర్సులు, అందుబాటులో ఉన్న పరికరాలు ప్రపంచ స్థాయి పోటి పడేలా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఐటిఐ -ఏటిసి కోర్సుల పట్ల ఏవైనా అపోహలు ఉంటే తొలగించాలని, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. ఏ.టి.సి.కోర్సులను పక్కాగా నేర్చుకొని మన నైపుణ్యాలను పెంచుకుంటే నెలకు రెండు నుంచి మూడు లక్షల రూపాయల వరకు కూడా భవిష్యత్తులో సంపాదించే అవకాశం లభిస్తుందని, మంచి స్కిల్ ఉన్న వర్కర్ల కోసం పరిశ్రమలు ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు.మనకు ఉన్న స్కిల్ ఆధారంగానే భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు.మన దేశంలో ఉత్పత్తి రంగం రోజు రోజుకు అభివృద్ధి చెందుతుందని, నైపుణ్యం కలిగిన వర్కర్ల డిమాండ్ ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.రాబోయే 10 సంవత్సరాలలో దేశంలో

మిగతా 2 లో...

## కేటీపీఎస్ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకార మందిస్తాం...



- ఆధునికీకరణకు ప్రోత్సాహకమివ్వాలని గతంలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి పార్లమెంటులో చేసిన విజ్ఞప్తికి స్పందన
- పర్యావరణ అనుమతులిస్తామని ఎంపీ రామసహాయం కు తాజాగా పంపిన లేఖలో పేర్కొన్న కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ ( కేటీపీఎస్) మరో రెండు యూనిట్ల విస్తరణకు, ఆధునికీకరణకు ప్రోత్సాహకం అందించాల్సిందిగా

మిగతా 2 లో...

## ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన
## 200 కిలోల గంజాయి దహనం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో శనివారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు.ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన,సీజ్ చేసిన 200 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ లా&అర్డర్ పర్యవేక్షణలో తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గోపాల్ పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యాఎం కన్సల్టెన్సీ లిమిటెడ్ లో నిర్వీర్యం చేశారు.ఖమ్మం వన్ టౌన్,ఖమ్మం టూ టౌన్,ఖమ్మం త్రీ టౌన్ ,ఖమ్మం రూరల్, కూసుమంచి, వి.యం.బంజారా,కారేపల్లి, పోలీస్ స్టేషన్లకు సంబంధించిన

మిగతా 2 లో...

## నెల రోజులలో నేలకొండపల్లి బౌద్ధ క్షేత్ర అభివృద్ధి కార్యచరణ ప్రారంభించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నెల రోజులలో నేలకొండపల్లి బౌద్ధ క్షేత్ర అభివృద్ధి కార్యచరణ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బౌద్ధ స్థూపం సందర్శన అనంతరం పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ కె. అర్జున్ రావు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో కలిసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రం అభివృద్ధి మాస్టర్ ప్లాన్ ను ఖరారు చేసి నెల రోజులలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బౌద్ధ క్షేత్రం లోని సంరక్షణ పనులు చేపట్టడానికి 50 లక్షల రూపాయలను

మిగతా 2 లో...

# కేటీపీఎస్ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారమందిస్తాం

(మొదటి పేజీ తరువాయి...)

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా ఆగస్టు 20వ తేదీన 377వ నిబంధన కింద లేవనెత్తిన అంశానికి కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ ఈ అంశంపై సానుకూలత వ్యక్తం చేస్తూ..ఎంపీ రఘురాం రెడ్డికి లేఖ పంపారు.ఆ వివరాలు ఇలా కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ కేటీపీఎస్ –7వ దశ నిర్మాణానికి 2015లో అనుమతులు మంజూరు చేయగా ప్రస్తుతం 1800 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉందని,నాలుగు యూనిట్లు పనిచేస్తున్నాయని కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు. అయితే దశల వారీగా పాత ప్లాంట్లు ఏ, బీ, సీ స్టేషన్ల కూల్చివేత జెన్కో బోర్డ్ ఆమోదం తర్వాత 2025 నాటికి పూర్తయ్యాయని పేర్కొన్నారు.రెండు 800 మెగావాట్ల యూనిట్ల స్థాపనకు టీజీ జెన్కో నివేదిక సిద్ధం చేయాల్సి ఉంది.పాత కేటీపీఎస్ స్టేషన్ వద్ద అందుబాటులో ఉన్న స్థలంలో రెండు 800 మెగావాట్ల యూనిట్ల స్థాపనకు నివేదిక సిద్ధం చేయాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ టీజీజెన్కోకు సూచించారని,నివేదిక రావాల్సి ఉందని పేర్కొన్నారు. టీజీ జెన్కో నిధులు సమకూరుస్తుందని,కేంద్ర ప్రభుత్వం పర్యావరణ అనుమతులను సులభతరం చేస్తుందని, అలాగే బొగ్గు కేటాయింపులకు కేంద్రం అవసరమైన మద్దతు ఇస్తుందని కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి తెలిపారు.

# నెల రోజులలో నేలకొండపల్లి బౌద్ధ క్షేత్ర అభివృద్ధి కార్యచరణ ప్రారంభించాలి

(మొదటి పేజీ తరువాయి...)

రాష్ట్ర పురావస్తు శాఖకు అప్పగించడం జరిగిందని అన్నారు.అంతకు ముందు రెవెన్యూ శాఖ మంత్రివర్యుల ఆదేశాల మేరకు పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ కె. అర్జున్ రావు నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించడం జరిగిందని, ఈ సందర్శనలో భాగంగా బౌద్ధ క్షేత్రం వద్ద పురావస్తు శాఖ, పర్యాటక శాఖ చేపడుతున్న సంరక్షణ పనులను ముందుకు తీసుకుపోయే విధంగా బౌద్ధ క్షేత్రంలోని మాస్టర్ ప్లాన్లను ఆమోదం పొందటానికి క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ తనిఖీలోని బౌద్ధ క్షేత్రం యొక్క మహా స్థూప విహారాలు,చైత్యాలు బయలు పడిన విధానాన్ని గమనించడం జరిగిందని, పనులు ఎక్కడ చేపట్టాలి క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని, ఈ బౌద్ధ క్షేత్రంలోని పురావస్తు శాఖ 1970 నుంచి 1990 వరకు అనేక దఫాలుగా త్రవ్వకాలను చేపట్టడం జరిగిందని,ఈ త్రవ్వకాల్లోని మహాస్థూప చిత్రాలు, విహారాలు వీటితో పాటు కాయిన్స్ బిట్స్ బుద్ధ విగ్రహాలు బయటపడ్డాయని అన్నారు.ఫస్టు బీసీ నుంచి ఫోర్త్ సెంచరీ, శాతవాహన ఇక్ష్వాకుల విష్ణు కుండీలకు, కాలాలకు శాతవాహన ఇక్ష్వాకు విష్ణు కుండీలకు సంబంధించినవి ఈ త్రవ్వకాల్లో బయట పడిన వస్తువులను అన్నిటిని కూడా ఒక సైట్ మ్యూజియంగా ఈ బౌద్ధ క్షేత్రం దగ్గర ఏర్పాటు చేయాలని డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు ఆదేశించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సంచాలకులు పి. నాగ రాజు,నర్సింగ్ సహాయ సంచాలకులు బుజ్జి, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 200 కిలోల గంజాయి దహనం



(మొదటి పేజీ తరువాయి...)

18 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా,అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ డీసీపీ తెలిపారు. జిల్లా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు.కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ, సిసిఆర్బీ సిఐ స్వామి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నైపుణ్యంతో మంచి ఉపాధి అవకాశాలు లభ్యం





(మొదటి పేజీ తరువాయి...)

చాలా వరకు ఎలక్ట్రిక్ వాహనాలు మాత్రమే అందుబాటులో ఉంటాయని,అటువంటి వాహనాల మెకానిక్స్ పై నైపుణ్య శిక్షణ ఒక కోర్సు ద్వారా అందిస్తున్నామని అన్నారు. మనం డిగ్నిటీ ఆఫ్ లేబర్ ను గౌరవించాలని, నైపుణ్యం ఉపయోగించి చేసే ఏ పని తక్కువ కాదని అన్నారు. ప్రస్తుతం చైనా నుంచి ప్రపంచానికి ఎక్కువగా ఉత్పత్తి పరికరాలు ఎగుమతి అవుతున్నాయని, మన దగ్గర కూడా ఉత్పత్తి రంగంలో నైపుణ్య శిక్షణ పెరిగితే డిమాండ్ లభించే మంచి ఆదాయం లభిస్తుందని అన్నారు.నైపుణ్య కోర్సులు ముగిసిన తరువాత ఉపాధిలో చేరే సమయంలో ఎప్పుడు మొదట జీతం గురించి ఆలోచించవద్దని,ఒక కంపెనీలో చేరి మన నైపుణ్యాలను ప్రదర్శించి బాగా పనిచేస్తే దశల వారీగా మన ఎదుగుదల ఉంటుందని కలెక్టర్ తెలిపారు.మంచి కెరియర్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఎప్పుడు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. మన ఇంటి దగ్గరే పని దొరకాలని అనుకుంటే జీవితంలో ఎటువంటి ఎదుగుదల ఉండదని అన్నారు.ఇంటర్ తర్వాత బిట్స్ పిలాని కాలేజ్ లో సీటు వచ్చినప్పుడు ఎందుకు దూరం పోవాలని ఆలోచిస్తే నేడు కలెక్టర్ అయ్యేవాడిని కాదని అన్నారు.మనం చేసిన నైపుణ్య కోర్సులకు అనుసంధానంగా మరింత పరిజ్ఞానం పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. విజ్ఞానం ఎక్కడి నుంచి దొరికిన తెలుసుకోవాలని, కళాశాలలో చెప్పిన దానికి అదనంగా మనవంతు ప్రయత్నంగా విజ్ఞానం పొందేందుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య,ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్,కార్మిక సహాయ కమీషనర్ కృష్ణవేణి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు, శిక్షకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** శనివారం జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ పాటలతో మంగళ గౌరీ పాటలతో ఆడి పాడారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రకృతిని దేవతగా పూజించి ప్రకృతితో మమేకమై జరిపే ఏకైక పూల పండుగ మన రాష్ట్రంలో మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ జరగడం, జరుపుకోవడం చాలా ఆనందదాయకమని పండుగ సంబరం ప్రతి ఇంట వెల్లి విరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న ఎక్సైజ్ మహిళ సీఐలు, ఎస్సైలు, స్టాఫ్ అందరూ పాల్గొని ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిపారు. ఈ విధంగా ఈ పండుగ జరుపుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉందని వ్యక్తపరిచారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం ఎన్ డీసీఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ కార్యక్రమం జరిగింది, దీనికి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ ఇ శ్రీనివాసచారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ బాబురావు, డివిజనల్ ఇంజనీర్లు వెంకటేశ్వరరావు, సిహెచ్ నాగేశ్వరరావు బద్రుపవర్ ,రామారావు అకౌంట్స్ ఆఫీసర్ శ్రీధర్ తిరపతి ,పాల్గొన్నా మహిళ ఉద్యోగినిలు రజిని,ధాత్రి,మానస ,మాధవి ,లక్ష్మీ ప్రియ, జ్యోతి ,అనిత, ఇందిర మంజుల సుభాని ,చైతన్య ఉష, ఈ యొక్క కార్యక్రమాలను నిర్వహించినారు.పలువురు అధికారులు ఏడీఏలు,ఏఈలు, అకౌంట్స్ ఆఫీసర్లు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు పేరుతో పాటు పలువురు యూనియన్ లీడర్లు ,శేషగిరి రవికుమార్ ఎం .ప్రసాద్, ఉపేందర్ కి,రీటి ,సురేష్, కృష్ణమూర్తి,తదితరులు పాల్గొన్నారు

# ఎంపీడీవోగా నియామక పత్రం అందుకున్న గోపిశెట్టి సుస్మితాను అభినందించిన నారపోగు వెంకట్



**తల్లాడ, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** ఎంపీడీవోగా ఉద్యోగం సాధించి నియామక పత్రం అందుకున్న తల్లాడ పట్టణానికి చెందిన గోపిశెట్టి సుస్మితాను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ అభినందించారు. శనివారం రాత్రి హైదరాబాదులోని శిల్పకళా వేదికలో ఆమె ఎంపీడీవోగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ సుస్మితకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. చిన్ననాటి నుండి కష్టపడి చదివి ఉద్యోగం సాధించటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని వెంకట్ సూచించారు.



# యస్.బి.ఐ.టి. కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక తెలంగాణా సాంప్రదాయానికి చిహ్నం బతుకమ్మ పండుగ అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ఊరు వాడలలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తామని, చిన్న పెద్ద తేడా లేకుండా రాష్ట్ర పండుగలా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ విభాగాల వారిగా సాంప్రదాయ వస్త్రాదారణ పోటీలు, బతుకమ్మలను పేర్చే పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.తెలంగాణా పూల పండుగగా పిలుచుకొనే బతుకమ్మ పండుగను విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. తొమ్మిది రోజులపాటు వివిధ పేర్లతో నిర్వహించే ఈ వేడుకలకు వివిధ ప్రాంతాలలో వివిధ కథలతో ముడిపడి ఉందని,చరిత్ర ఏదైనా వేడుకలను నిర్వహించడంలో శాస్త్రీయ కోణం కూడా లేకపోలేదని కళాశాల జాయింట్ సెక్రటరీ గుండాల కవిత తెలిపారు.భావితరాలు తమ తెలంగాణా సాంప్రదాయ మూలాలు మరిచిపోకుండా ఇటువంటి వేడుకలు దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. టెక్నాలజీల వెంట పరిగెత్తె ఈ రోజులలో ఇటువంటి పండుగలు సాంప్రదాయాన్ని, విలువలను గుర్తు చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలలో విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలతో హోరెత్తించారు. తదనంతరం మహిళా అధ్యాపకులను బహుమతులతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్,గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె.రవీంద్రబాబు, మహిళా అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రంకు పుత్ర వియోగం



**బోనకల్, సెప్టెంబర్ 27,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్)గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్,లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రం రెండవ కుమారుడు రాధాకృష్ణ(67) శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో గుండె పోటుతో మరణించారు. రాధాకృష్ణ, మధిర,వికారాబాద్ నాంపల్లి స్టేషన్ కోర్టు జడ్జిగా విధులు నిర్వహించారు,ప్రస్తుతం రాధాకృష్ణ హైదరాబాద్ వికారాబాద్ కన్స్యూమర్ కోర్టులో పనిచేస్తున్నారు,రాధాకృష్ణకి భార్య ప్రసన్న, కూతురు ప్రియాంక కుమారుడు వంశి ఉన్నారు,వీరు ప్రస్తుతం అమెరికాలో జర్మనీలో నివసిస్తున్నారు,రాధాకృష్ణ మృతి వార్తా తెలుసుకున్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కీలారు సురేష్ గ్రామ,జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వర రావు, చింతల చెర్వు కోటేశ్వర రావు,గ్రామ కమిటీ సభ్యులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు, సానుభూతి తెలిపిన వారిలో వై లక్ష్మణరావు,మాజీ ఉప సర్పంచ్ కారంగులు చంద్రయ్య,మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత,సిపిఎం సీనియర్ నాయకులు కళ్యాణపు బుచ్చయ్య,మాజీ సర్పంచ్ కొమ్ము కమలమ్మ కోట కాటయ్య, పార్టీ కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు పసుపులేటి నరేష్ తమ్మారపు లక్ష్మణరావు మహిళా శాఖ కార్యదర్శి నల్లమోతు వాణి పార్టీ కమిటీ సభ్యులు కళ్యాణపు శ్రీనివాసరావు,పొన్నం రాంబాబు, నల్లమోతు నాగేశ్వర రావు,సొసైటీ డైరెక్టర్ షేక్ మదర్సా,మాజీ ఎంపీపీ జడ్పిటిసి కొమ్ము శ్రీనివాస రావు,పార్టీ మధిర డివిజన్ ఎక్స్ కమిటీ సభ్యులు వల్లకొం డ సురేష్, పసుపులేటి వెంకటేశ్వర్లు,గోవిందాపురం ఎల్ పార్టీ సభ్యులు సానుభూతిపరులు పార్టీ శ్రేయోభిలాషులు మాదినేని రాధాకృష్ణకి నివాళులు అర్పించారు.

## టేబుల్ టెన్నిస్ స్టేడియాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక రాబోయే స్టేట్ టోర్నమెంట్‌ను దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కమిషనర్ శనివారం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్మాణం పూర్తయిన టేబుల్ టెన్నిస్ స్టేడియాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు, ఇంకా అవసరమైన సదుపాయాలను కల్పించి,టోర్నమెంట్ ప్రారంభానికి పూర్తిగా సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## బిటెక్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో మిస్టు విద్యార్థుల ప్రతిభ



**సత్తుపల్లి సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** 2024-2025 విద్యా సంవత్సరంలో గత జులై నెలలో మిస్టు అటానమస్ హోదాలో నిర్వహించిన బీటెక్ మొదటి,సంవత్సరం రెండవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలను సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరి కృష్ణ శనివారం తెలియజేశారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల యొక్క సెమిస్టర్ గ్రేడ్ పాయింట్స్ యావరేజ్ (ఎస్.జి.పి.ఏ) బ్రాంచ్ల వారీగా.సి.ఎస్.ఎం విభాగం నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులపగిడిపల్లి సరేనా రోస్లిన్ 10.00, రాపోలు నాగ హిందూమతి 9.70, సూరనేని అఖిల 9.65 ఎస్ జి పి ఏ,సిఎస్సి విభాగం నుండి అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులఅంబటి సత్య శ్రీ 9.90, మేకల ప్రవళిక 9.80, ధారబోయిన సాయి దీప్తి 9.40, నల్లమాటి హర్షిత 9.40, ఎస్ జి పి ఏ,ఈ.సీ.ఈ విభాగం నుండి అత్యుత్తమ ప్రతిభ గర్జన విద్యార్థులునాయుడు రుచిత 9.60, గుడె యామిని 9.55, రాజబోయిన సుప్రియ 9.50 ఎస్ జి పి ఎ,ఈ.ఈ.ఈ విభాగం నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులుమహమ్మద్. సద్రమ మహేక్ 9.40, అలవాల భావన శ్రీ 8.80, పురం గాయత్రి 8.50 ఎస్ జి పి ఏ లు,సివిల్ ఇంజనీరింగ్ విభాగం నుండి సయ్యద్ రహిల్ 7.15 ఎస్ జి పి ఎ,వ్యక్తిగతంగా సిఎస్ఎం విభాగం నుండి పగిడిపల్లి సెరెనా రోస్లిన్ అన్ని సబ్జెక్టులలో 10/10 గ్రేడ్ పాయింట్స్ సాధించారు, సిఎస్సి విభాగం నుండి అంబటి సత్య శ్రీ 9.90 ఎస్ జి పి ఏ లు సాధించారు .అన్ని విభాగాల నుండి 64 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో 10 గ్రేట్ పాయింట్లు సాధించి వారి ప్రతిభను కనబరిచారు.ఇటువంటి అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరి కృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని సాంబ శివరావు,చైర్మన్ శ్రీ కంచర్ల. సత్యనారాయణ, ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి. రామచంద్ర రావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎల్. సాయి ఇంద్రసేనారెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది అభినందించారు.

## యువజన సంఘాల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక మేరా యువ భారత్ ఖమ్మం ఉమ్మడి జిల్లాలు,యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యువజన సంక్షేమ, స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మేరా భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మేరా యువ భారత్ మరియు యువజన సంఘాల సమన్వయంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘంలోని సభ్యుల వయసు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే రిజిస్ట్రేషన్ చేసుకున్న లేదా చేసుకోకపోయినా కూడా ఆసక్తి గల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను యువజన సంఘాల ప్రతులను తీసుకొని వచ్చి ఖమ్మం లోని పాత బస్టాండ్ సమీపంలో గల మేరా యువ భారత్ కార్యాలయంలో ఈనెల అనగా సెప్టెంబర్ 30 వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు భవిష్యత్తులో చేపట్టబోయే యువజన సంక్షేమ కార్యక్రమాలలో యువజన సంఘాలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని చెప్పారు.

## గ్రామపంచాయతీ కార్యాలయంకు కంప్యూటర్, ప్రింటింగ్ , జిరాక్స్ మిషన్ విరాళం



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి:** మండలం పాపటపల్లి గ్రామంలో పంచాయితీ కార్యాలయం కు కొనకంచి వెంకటప్పయ్య ,జ్ఞాపకార్థం వారి కుమారుడు కొనకంచి రవికుమార్,కుమార్తె బొడ్లపాటి రమాదేవి, గ్రామ పంచాయతీ కార్యాలయంకు కంప్యూటర్, ప్రింటింగ్ మిషన్, జిరాక్స్ మిషన్ సుమారు 36000 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ మంచి పని ప్రశంసనీయం. డబ్బు సంపాదించడమే కాదు, సమాజానికి ఉపయోగపడే విధంగా దాన ధర్మాలు చేయగలగాలి. అలాంటప్పుడు మాత్రమే సమాజం అభివృద్ధి చెందుతుంది" అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులందరికీ గ్రామ పంచాయతీ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ, గోపి, నగేష్, వెంకట్ నారాయణ, వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య, రామయ్య,సైదులు, నాగళ్ళ భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగంగానే అక్రమ ఇసుక రవాణా

- చొప్పకట్లపాలెం చెక్పోస్ట్ గుండా ప్రవేశిస్తున్న ఇసుక ట్రాక్టర్లు
- చోద్యం చూస్తున్న రెవిన్యూ,మైనింగ్,పోలీస్ అధికారులు



**బోనకల్, సెప్టెంబర్ 27, (ప్రజాజ్యోతి):** ఆంధ్రా నుంచి తెలంగాణకు అక్రమ ఇసుక తరలింపు కట్టడిచేయాలని ఉద్దేశం తో ప్రభుత్వం ఆంధ్ర తె లంగాణ సరిహద్దు ప్రాం తాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినప్పటికి ఇసుక అక్రమార్కుల ఆగడాలు ఏమాత్రం ఆగడం లేదు, వివరాల్లోకి వెళితే బోనకల్ (మం) చొప్పకట్లపాలెం చెక్పోస్ట్ వద్ద అక్రమ ఇసుక రవాణా నిరాటంకంగా కొనసాగుతోంది.ట్రాక్టర్ల ద్వారా ఇసుక తెలంగాణలోకి అక్రమంగా ప్రవేశిస్తున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పోలంపల్లి ఇసుక మున్నేరు నుంచి పెంట్యలవారిగూడెం మీదుగా తెలంగాణకు విచ్చలవిడిగా పట్టపగలు పెంట్యేలవారిగూడెం నాయకులు పెంటేల నరేష్ పోలంపల్లి గ్రామానికి చెందిన మాడుగుల సురేష్ ఇద్దరు కలిసి మేము అధికార పార్టీ మనుషులం మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు మాకు అందరి అండదండలు ఉన్నాయి మా ట్రాక్టర్లకు మినహాయింపు ఉంది అంటూ అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు, చెకోపోస్ట్ ఉన్నప్పటికీ ఇసుక రవాణాను అధికారులు నియంత్రించకపోవడం పట్ల స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ట్రాక్టర్ను పట్టుకునేందుకు వచ్చిన వారికి ఇసుకను కా ర్చి వెళ్తున్న ట్రాక్టర్ దొరకడంతో దానిని పోలీస్ స్టేషన్కు తరలించారు. పట్టుబడిన ట్రాక్టరు పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకన్న తెలిపారు.

## గ్రూప్ వన్ లో సత్తా చాటి డీపీఓగా ఎంపికైన భాగం నిఖిల



**బోనకల్,సెప్టెంబర్ 27,(ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన భాగం రాము-గీతాదేవి ల కుమార్తె(భాగం నారాయణరావు నిర్మలాదేవి మనవరాలు )భాగం నిఖిల గ్రూప్ వన్ లో సత్తా చాటి జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ ) గా ఎంపికయింది,మొదటి మొదటి నుండి చదువుల్లో రారాణి గానే నిలిచిన నిఖిల పదవ తరగతి వరకు డీఏవి పబ్లిక్ స్కూల్లో చదివి,విజయవాడ (గొల్లపూడి) నారాయణ జూనియర్ కాలేజీలో 98% మార్కులతో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసింది.నారాయణ ఐఏఎస్ అకాడమీలో 90% మార్కులతో కాలేజ్ టాపర్ గా డిగ్రీ పట్టా అందుకుంది.దూరవిద్య ద్వారా ఎంఏ సోషియాలజీ పూర్తి చేసిన నిఖిల యుజిసి నెట్ రాసి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ సాధించింది,తాజాగా వెలువడిన గ్రూప్ వన్ ఫలితాలలో స్టేట్ 92వ ర్యాంకు సాధించి జిల్లా పంచాయతీ అధికారి పోస్ట్ సాధించారు. ఆమె విజయం పట్ల గోవిందాపురం ఏ గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు,భాగం పాపారావు భాగం నిఖిల డిపిఓ పోస్ట్ సాధించటం గోవిందాపురం(ఏ) గ్రామానికి గర్వకారణం అని అన్నారు.గ్రామస్తులు,మండల ప్రజా ప్రతినిధులు,మండల అధికారులు నిఖిలకు అభినందనలు తెలిపారు.

# సైబర్ నేరస్తుడును అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 11 లక్షలు రూపాయలు మోసం చేసిన కేసులో ఒక్కరినీ ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు రంగారెడ్డి జిల్లా మణికొండ లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి మండలానికి చెందిన సివిల్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 11 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను 2 లక్షల రూపాయిలు అక్కౌంట్ కి వెళ్ళిన అక్కౌంట్ హోల్డర్ అయిన లక్కీ రెడ్డి హరి ప్రసాద్ రెడ్డి ని , 44 సం. ని గుర్తించి రంగారెడ్డి జిల్లా మణికొండ లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి,రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, సిహెచ్ .ఆర్ ర్.వి. ఫణిందర్ గారిని మరియు అట్టి టాస్క్ లో పాల్గొన్న ఎస్సైలు రంజిత్ కుమార్ మరియు విజయకుమార్ లను,కానిస్టేబుల్స్ కృష్ణా రావు,కిషన్ రావు లను,సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి. సునీల్ దత్, ఐపీస్ అభినందించారు.

# మందపాటి సీతారావమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన బి ఆర్ ఎస్ నాయకులు



**కల్లూరు సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి:**కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో కప్పల బంధం గ్రామ మాజీ ఉప సర్పంచ్ బి ఆర్ ఎస్ మండల నాయకులు మందపాటి మాధవ రెడ్డి మాతృమూర్తి సీతా రావమ్మ ఈరోజు ఆకస్మిక మృతి చెందటంతో విషయం తెలిసిన కల్లూరు మండలం టి ఆర్ ఎస్ నాయకులు మాజీ జెడ్ పి టి సి లు కట్ట అజయ్ బాబు, లక్కినేని రఘు,లు భౌతిక దేహానికి పూల మాలతో నివాళులర్పించారు. సంతాపం తెలిపి, ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులను ఓదార్చారు, మృతదేహాన్ని సందర్శించిన కాటంనేని వెంకటేశ్వర రావు మేకల కృష్ణ, గంగవరపు వెంకటేశ్వరరావు, షరాబు వెంకటేశ్వరావు, షేక్. కమ్లి, కప్పలబంధం మాజీ సర్పంచ్ నం దిగం ప్రసాద్, సాంబశివరెడ్డి, జయ బాబు రెడ్డి పుసులూరి శ్రీనివాసరావు, బా నోత్ కృష్ణ, టెంట్ కోటిరెడ్డి, సిహెచ్ కిరణ్ కుమార్, తదితరులు నివాళులు అ ర్పించారు. విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ పార్టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, బోబోలు లక్ష్మణరావు,పెద్ద బోయిన.మల్లేశ్వరరా వు, పెడకంటి రామకృష్ణ,దేవరపల్లి.భాస్కర్ రావు,కొరకొప్పు ప్రసాద్, అంకిరె డ్డి.వెంకటరెడ్డి, కాటేపల్లి.రజినీకాంత్, సత్యనారాయణ రెడ్డి,ఉబ్బన.వెంకట ర త్నం, బొగ్గుల రామిరెడ్డి, కొర్ర.కృష్ణ, శ్రీ రంగం, ధనేకుల.నాగేశ్వరరావు, రా వి.సూర్యనారాయణ, వేము.కృష్ణ,పొట్రూ.కిరణ్,కొత్తపల్లి.వెంకటేశ్వర్లు,క ట్టా. అర్లప్ప,దార్ల.నర్సింహారావు, ఏనుగుల.అంజి, ఖమ్మంపాటి.రమేష్, పుల్లా రా వు, బొక్క.వెంకటేశ్వర్లు, ఇర్ఫాన్,పిచ్చిరెడ్డి, సయ్యద్. రవుఫ్, ఇంతియాజ్, నాగేశ్వరరావు, తదితరులు సంతాపం వ్యక్తం చేస్తూ, సానుభూతి తెలిపారు.

# శివాలయ అభివృద్ధి పనులను పరిశీలించిన మట్టా దయానంద్



**సత్తుపల్లి సెప్టెంబర్27 (ప్రజా జ్యోతి):**పట్టణ శివారులో గల వెంగళరావు నగర్ శివాలయం అభివృద్ధి పనులు జరుగుతుండగా, వాటిని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శనివారం పరిశీలించారు. పనులు మంచిగా చేయాలని, క్వాలిటీ విషయంలో రాజీ పడకుండా,శివాలయాన్ని అందంగా తీర్చిదిద్దాలని వారికి ఆదేశించారు. త్వరగా పూర్తయితే భక్తులకు పూజలు చేసుకునేందుకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. ఆయన వెంట మలిరెడ్డి మురళి రెడ్డి, మాజీ వార్డ్ కౌన్సిలర్ నాగులు మీరా, భాస్కర్ కాలనీవాసులు ఉన్నారు.

# నెల రోజులలో నేలకొండపల్లి బౌద్ధ క్షేత్ర అభివృద్ధి కార్యచరణ ప్రారంభించాలి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్**




**నేలకొండపల్లి సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి ):**నెల రోజులలో నేలకొండపల్లి బౌద్ధ క్షేత్ర అభివృద్ధి కార్యచరణ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బౌద్ధ స్థూపం సందర్శన అనంతరం పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ కె. అర్జున్ రావు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో కలిశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,మాట్లాడుతూనేలకొండపల్లి బౌద్ధ క్షేత్రం అభివృద్ధి మాస్టర్ ప్లాన్ ను ఖరారు చేసి నెల రోజులలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బౌద్ధ క్షేత్రంలోని సంరక్షణ పనులు చేపట్టడానికి 50 లక్షల రూపాయలను రాష్ట్ర పురావస్తు శాఖకు అప్పగించడం జరిగిందని అన్నారు.అంతకు ముందు రెవెన్యూ శాఖ మంత్రిఆదేశాల మేరకు పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ కె. అర్జున్ రావు నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించడం జరిగిందని, ఈ సందర్శనలో భాగంగా బౌద్ధ క్షేత్రం వద్ద పురావస్తు శాఖ, పర్యాటక శాఖ చేపడుతున్న సంరక్షణ పనులను ముందుకు తీసుకుపోయే విధంగా బౌద్ధ క్షేత్రంలోని మాస్టర్ ప్లాన్లను ఆమోదం పొందటానికి క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలోని బౌద్ధ క్షేత్రం యొక్క మహా స్థూప విహారాలు, చైత్యాలు బయలు పడిన విధానాన్ని గమనించడం జరిగిందని, పనులు ఎక్కడ చేపట్టాలి క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని, ఈ బౌద్ధ క్షేత్రంలోని పురావస్తు శాఖ 1970 నుంచి 1990 వరకు అనేక దఫాలుగా త్రవ్వకాలను చేపట్టడం జరిగిందని, ఈ త్రవ్వకాల్లోని మహాస్థూప చిత్రాలు, విహారాలు వీటితో పాటు కాయిన్స్ బిట్స్ బుద్ధ విగ్రహాలు బయటపడ్డాయని అన్నారు.ఫస్టు బీసీ నుంచి ఫోర్త్ సెంచరీ,శాతవాహన ఇక్ష్వాకుల విష్ణు కుండీలకు, కాలాలకు శాతవాహన ఇక్ష్వాకు విష్ణు కుండీలకు సంబంధించినవి ఈ త్రవ్వకాల్లో బయట పడిన వస్తువులను అన్నిటిని కూడా ఒక సైట్ మ్యూజియంగా ఈ బౌద్ధ క్షేత్రం దగ్గర ఏర్పాటు చేయాలని డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు ఆదేశించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సంచాలకులు పి. నాగ రాజు, నర్సింగ్ సహాయ సంచాలకులు బుజ్జి,జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డతండాలో మెగా హెల్త్ క్యాంప్

- **సంస్కృతి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రోగులకు ఉచిత మందుల పంపిణీ.**





**పాలేరు ఆర్సీ సెప్టెంబర్27 ప్రజా జ్యోతి:**ఆరోగ్యమే మహా భాగ్యం అంటారు . పేదలకు ఖరీదైన వైద్యం అంటే ఖర్చుతో కూడుకున్నది . ఒక్కోసారి రోగాల భారిన పడితే ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి పేదల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసింది ఓ కుటుంబం.. వేలమంది రోగులకు వేల రూపాయల విలువైన మందులు, కిట్ ఉచితంగా అందించి, పేదలకు చేయుతగా నిలిచారు. కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండ గ్రామంలో శనివారం సంస్కృతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. గ్రామానికే చెందిన భానోత్ సోమ్లా నాయక్ సతీమణి బానోత్ బుచ్చమ్మ జ్ఞాపకార్థంగా ఆమె వర్ధంతి రోజును పురస్కరించుకుని గత 17 ఏళ్లుగా ఎర్రగడ్డతండ గ్రామంలో కుటుంబ సభ్యుల చొరవతో సంస్కృతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రంగరాజన్ శ్రీనివాసన్ ఆయన సతీమణి అనురాధ సహకారంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తూ వస్తున్నారు. మెగా హెల్త్ క్యాంప్ ద్వారా శనివారం ఎర్రగడ్డతండా , దుబ్బతండ , కొత్తూరు ,గోపతండ , గొల్ల గూడెం అయిదు గ్రామాల నుంచి వచ్చిన దాదాపు 1000 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం 100 రకాల మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ మెగా హెల్త్ క్యాంప్ కు వచ్చిన రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సోమ్లా నాయక్ కుమారులు హట్యా నాయక్ , శ్రీనివాస్ , మనమళ్ళు ప్రవీణ్ కుమార్ ,ప్రశాంత్ కుమార్ ,రాహుల్ రాజ్ ,అర్జున్ తేజ్ , అల్లుళ్లు మోతిలాల్ , అము లు మంచి ఏర్పాట్లు చేశారు .. ఎంఎస్ఎన్ లెబరేటరీకి చెందిన షేక్ ఖాజా , శ్రీనివాస్ ,పవన్ ,నరసింహ రావు ,సత్య ,నందన్ ,శ్రీనాథ్ ,శ్రీకాంత్ వాలంటరీ బాధ్యతలు తీసుకునీ క్యాంపును విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన 12 మంది వైద్య సిబ్బంది , నలుగురు ఆశ , ఐదుగురు అంగన్వాడీ కార్యకర్తలు పూర్తి స్థాయిలో సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామచంద్ర నాయక్ , శ్రీను , వెంకట్ రెడ్డి , జర్పుల శ్రీనివాస్ నాయక్ , ఉపేందర్ గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి అండగా భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** రెక్కాడితే కానీ డొక నిండని నిరుపేద కుటుంబానికి చేయూత నిచ్చి మానవత్వం చాటుకున్నారు. ది: 27/9/2025 శనివారము ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 7 వ డివిజన్ గుర్రాలపాడు కి చెందిన పంగిళ్ళ ఉపేందర్ (58) ఏదిలాపురం మున్సిపాలిటీలో పనిచేస్తూ ఇటీవల కాలు కోల్పోయారు . పనిచేస్తే గాని పూట గడవని పేదవాడికి, స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందిన వెంటనే ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ మానవత్వంతో వారి స్వగృహం గుర్రాలపాడు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.మీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు గొల్ల నాగయ్య, శ్రీనివాస్, గోపి, వెంపటి వెంకన్న, సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఆత్మ కమిటీ ఛైర్మన్ చావశివరామకృష్ణ

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి :**తిరుమలాయపాలెం మండలానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరటగా సీఎంఆర్ఎఫ్ సహాయం అందింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో, కార్యాలయం ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి సూచన మేరకు శనివారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు. మొత్తం 80 మంది లబ్ధిదారులకు రూ.25.33 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... “కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ధ్యేయం అన్నారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు సీఎంఆర్ఎఫ్ ప్రజలకు రక్షణ కవచంలా నిలుస్తోందని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి చొరవతో గత ప్రభుత్వం కంటే త్వరగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ ఛైర్మన్ చావా శివ రామ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, అరవింద్ రెడ్డి, ఉన్నం రాజశేఖర్, మండల పార్టీ ఇన్చార్జ్ గుర్రాల శ్రీనివాసరెడ్డి, జడల నగేష్ గౌడ్, పోట్ల కిరణ్, అంబేద్కర్, తాటికొండ కిరణ్, దుదిమెట్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

